క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


రమేష్, సీఐ

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట సీఐగా రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇక్కడ విధులు నిర్వహించిన సీఐ సైదయ్య యాచారం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

పాలసంఘం చైర్మన్ల ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని చిన్న కందుకూరు గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలను బుధవారం నిర్వహించారు. చైర్మన్‌గా ర్యాకల మహేష్, డైరెక్టర్లుగా నమిలె పద్మ, సుబ్బురు పావని ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సుబ్బురు నర్సయ్య, ఉపసర్పంచ్ కల్లెపల్లి మహేందర్, రైతులు శ్రీకాంత్, సంజీవ, స్వామి, మల్లేష్, సాగర్, రమేష్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని మదర్ డెయిరీ ఎన్నికలను బుధవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆల్వా భాస్కర్‌రెడ్డిని చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

ఆత్మకూరు(ఎం): గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గనగాని మాధవిమల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు ఆమెను కలిశారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుతో పాటు పల్లెపహడ్-పారుపల్లి ఎక్స్‌రోడ్డు నుంచి రహీంఖాన్‌పేట వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, బిక్కేరు వాగుపై బ్రిడ్జి ఎత్తు పెంచాలని కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మక్తాల నర్సయ్యను అభినందించారు. కార్యక్రమంలో జక్క మల్లారెడ్డి, కోల అయిలయ్య, కడకంచి బీరయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రి అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలలో సర్వే నిర్వహించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉండే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, అఖిల్, అమర్ పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

భువనగిరి : శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయ హుండీని బుధవారం లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 3,82, 402 వచ్చిన్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పరిశీలకులు సుమతి, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది నరేష్, గణేష్, జనార్దన్, జూనియర్ అసిస్టెంట్ వీరయ్య, అర్చకులు శాస్త్రీ, నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. హుండీ ఆదాయం మొత్తం రూ. 88,310లు వచ్చినట్లు నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోళ్ల రామచంద్రయ్య, బచ్చు శ్రీనివాస్, దంతూరి సత్తయ్య, స్వామి, లక్ష్మయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూముల పరిశీలన

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో ఉన్న వక్ఫ్‌బోర్డు భూములను ఆ వార్డు కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములను కొంత మంది ప్లాట్లుగా చేసి అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు వడిచర్ల కృష్ణ పాల్గొన్నారు.

ఖుర్షిద్ పాషాకు ఎక్స్‌లెన్స్ అవార్డు

ఆలేరురూరల్ : ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, తెలంగాణ ఆర్టీఐ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖుర్షీద్ పాషాకు ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం చైర్మన్ కె.వాసుదేవారెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు సంస్థ ఫౌండేషన్ అధ్యక్షుడు మున్నా నయీం, దైవజ్ఞ శర్మ, సునీత, సత్తి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ షరీఫ్దీన్, కృష్ణ, రవి ఉన్నారు.

మున్సిపల్ భవనంలోని లాడ్జి మూసివేత

యాదగిరిగుట్ట రూరల్: మున్సిపల్ భవనానికి సంబంధించిన లాడ్జీని మున్సిపల్ అధికారులు బుధవారం మూసివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువు ముగియడంతో లాడ్జీని ఖాళీ చేయించి తాళం వేసినట్లు తెలిపారు.

సమస్యల ఒడిలో సర్కారు బడి

- శిథిలావస్థలో సూరారం ప్రాథమికోన్నత పాఠశాల
- ఉపాధ్యాయుల కొరత.. మౌలిక వసతులు కరువు
- పెచ్చులూడుతున్న స్లాబ్ పైకప్పు
- భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు


సూరారంలో అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గది


పెచ్చులూడిన తరగతి గది స్లాబ్

రామన్నపేట : మండలంలోని సూరారం ప్రాథమికోన్నత పాఠశాలలో సమస్యలు తిష్టవేశాయి. పాఠశాలలో సరిపడా తరగతిగదులు, మౌలిక వసతులు లేకపోగా ఉపాధ్యాయులు కొరత వేధిస్తోంది. సూరారం ప్రాథమిక పాఠశాలను దశలవారీగా 8వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం 8 తరగతులుండగా 70మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో నాలుగు తరగతి గదులు మాత్రమే ఉండడంతో ఒక్కో గదిలో రెండు తరగతులను నిర్వహిస్తున్నారు. దీనికి తోడు పాఠశాలలోనే అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం నిర్వహిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అదనపు తరగతి గది నిర్మాణం అసంపూర్తిగా ఉంది. తరగతులకు అనుగుణంగా గదులు లేకపోవడంతో వరండాలలో విద్యాబోధన చేయాల్సి వస్తుంది.

పెచ్చులూడుతున్న స్లాబ్

సూరారం ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల పైకప్పు పెచ్చులూడుతోంది. వర్షాకాలంలో వర్షపు నీరు స్లాబ్, గోడల నుంచి రావడంతో భవన నిర్మాణం దెబ్బతింటోంది. దీంతో వర్షాకాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడక తప్పడంలేదు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



తరగతి గదుల పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయమేస్తోంది. భయం భయంగా పాఠాలు వినాల్సి వస్తోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాల భవనానికి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– గ్రీష్మ, విద్యార్థిని

అదనపు తరగతి గదిని నిర్మించాలి



సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఒక గదిలోనే రెండు తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో పాఠాలు అర్థం కావడం లేదు. అదనపు తరగతి గది నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. అసంపూర్తిగా ఉన్న తరగతి గది నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు రావాలని కోరుతున్నాం.

– శివమణి, విద్యార్థి

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ విద్యార్థులకు నష్టం కలుగకుండా విద్యాబోధన చేస్తున్నాం. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన సబ్జక్టులను కూడా బోధించి సిలబస్ పూర్తి చేస్తున్నాం. పాఠశాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– జంగయ్య, ప్రధానోపాధ్యాయుడు

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య


పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్

మోత్కూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.ప్రభాజస్టిస్ అన్నారు. బుధవారం కళాశాలలో ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో అనుభవం కలిగిన అధ్యాపకులతో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో ప్రచారం మాయలో పడొద్దన్నారు. గత విద్యా సంవత్సరంలో రెండవ సంవత్సరం పూర్తి చేసిన ఆరుగురు విద్యార్థులను కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల పాటు సుమారు రెండున్నర లక్షలు పొందే అవకాశం కలిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ కోర్సుల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల వేతనాలు పెంచాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేష్ అన్నారు. జెడ్పీ కార్యాలయం ఎదుట స్కూల్ స్వీపర్స్ చేపట్టిన సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్లీపర్స్ గా పని చేస్తున్న వారికి కేవలం రూ.1623 నుంచి రూ. 4000 మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ, జంగయ్య, వెంకటేష్,కోశాధికారి రమేష్, బాలమని,తడక బిక్షపతి,మల్లెల స్వామి, భిక్షపతి పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌కు సన్మానం


ఈటల రాజేందర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బుధవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


డ్రెయినేజీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జూలూరు గ్రామంలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్యూరి ఫై వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జెడ్పీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో అనేక మౌళిక వసతులు కల్పించి సమగ్ర అభివృద్ధి చేసిందిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్‌రావు, ఎంపీటీసీ శంకరమ్మకిష్టయ్య, ఉపసర్పంచ్ హంసబాలరాజు, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి, భిక్షపతి, సత్యనారాయణ, శశాంక్, లక్ష్మణ్‌గౌడ్, బస్వయ్య, ఎంపీడీఓ బాలశంకర్, ఏఈ వెంకటేశం, ఎంపీఓ మాజీద్ పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలి


భువనగిరి : పీఏసీఎస్ కేంద్రంలోని ఎరువులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్


తుర్కపల్లి : మాధాపూర్‌లో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

భువనగిరి : రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కో ఆపరేటివ్ అధికారి పరిమిళాదేవితో కలిసి భువనగిరి పీఏసీఎస్ కార్యాలయంలో విక్రయిస్తున్న ఎరువులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం బయోమెట్రిక్ విధానం ద్వారానే ఎరువులు రైతులకు విక్రయించాలన్నారు. ఎరువుల నిల్వలు, ధరలకు సంబంధించిన వివరాలను కార్యాలయం ఆవరణలో ధరల పట్టికలో ప్రదర్శించాలని సూచించారు. వారి వెంట పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, ఏడీఏ దేవ్‌సింగ్, ఏఈ పావని పాల్గొన్నారు.

ఈ–పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

తుర్కపల్లి : ప్రస్తుత వానాకాల సీజన్‌లో ఈ–పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, భువనగిరి ఏడీఏ దేవ్‌సింగ్, యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీనివాస్ ఫర్టిలైజర్, మాధాపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్స్ రిజిష్టర్స్, బిల్ బుక్‌లను పరిశీలించారు. ఎరువులను ఈ పాస్ ద్వారానే అమ్మాలని డీలర్లు బాల్‌రాజు, సతీష్‌లను ఆదేశించారు. ప్రతి రోజు సీడ్స్ స్టాక్ బోర్డును ఎప్పటికప్పుడు అమ్మకాలు జరిగిన విధంగా బోర్డుపైన ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరీ, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు అందుబాటులో ఉంచాలని వినతి


డీఎంఓ సబితకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భువనగిరిటౌన్ : రైతు బజారులో కూరగాయలు అందుబాటులో ఉంచేవిధంగా చర్య తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా మార్కెట్ అధికారి సబితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహార్ మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి రైతు బజార్‌లో కూరగాయలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. .కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బెండ శ్రీకాంత్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు గాజుల క్రాంతి కుమార్, సయ్యద్ రషీద్ హుస్సేన్, ఎడమ ప్రవీణ్, ఎండీ ఎజాస్, ఎండీ సమీర్, ఎండీ అజహార్, తరుణ్ పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

భూదాన్‌పోచంపల్లి : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పట్టణ కేంద్రం పరిధిలోని మార్కండేయనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలలో రోగ నిరోధక శక్తి కల్గి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుల నియామకం

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులను నియమిస్తూ బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి మండల శాఖ అధ్యక్షుడిగా ఎల్లంల జంగయ్య యాదవ్, భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షుడిగా కూర వెంకటేశం, పోచంపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా పాక మల్లేష్‌యాదవ్, పోచంపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడిగా బి.లవకుమార్, బీబీనగర్ మండల అధ్యక్షుడిగా సూరకంటి సత్తిరెడ్డి, వలిగొండ మండల శాఖ అధ్యక్షుడిగా పాశం సత్తిరెడ్డిలను నియమించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ కార్యవర్గ సభ్యులు బుధవారం హైదరాబాద్‌లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో రెడ్‌క్రాస్ భవనానికి 4 గుంటల స్థలం ఇవ్వడంతో పాటు రూ.5 లక్షల నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, సత్యనాథ్, మెట్టు మంగేష్, వెంకట్‌రెడ్డి, రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, అనిల్, బాలెంల మధు, అశోక్, చంద్రమౌళి, భాస్కరాచారి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

దళితులు ఐక్యంగా ఉద్యమించాలి


సమావేశంలో మాట్లాడుతన్న సైదులు

సంస్థాన్ నారాయణపురం: రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం దళితులు ఐక్యంగా ఉద్యమించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంచాల సైదులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో డీహెచ్‌పీఎస్ మండల మహాసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భీమనపల్లి గాలయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచాల గాలయ్య, ఉపాధ్యక్షుడుగా ఈద మల్లయ్య, సహాయ కార్యదర్శిగా మల్లయ్యలును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై అవిశ్వాసానికి ప్రయత్నం !

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురం మండలం ఎంపీపీ గుత్త ఉమాదేవిపై అవిశ్వాసం పెట్టాడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. కొందరు ఎంపీటీసీలు మంగళవారం హైదరాబాద్‌లో విందు రాజకీయం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా బుధవారం కొందరు ఎంపీటీసీలు చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లారు. రెండు, మూడు రోజుల్లో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాసం నోటీసు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 13 మంది ఎంపీటీసీలు ఉండగా బీఆర్ఎస్‌కు 10, సీపీఎం 2, సీపీఐకి ఒకరు ఉన్నారు. అవిశ్వాసం విషయంపై ఓఅధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధిని ఆరా తీయ్యగా వాస్తవమేనని ధ్రువీకరించారు. ఇదే విషయమై ఎంపీపీని వివరణ కోరగా మండల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నా, ఎవరు ఏ కుట్రలు చేస్తున్నారో తనకు తెలియదన్నారు. పార్టీ అభ్యున్నతి, ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలన్నారు.

సమ్మె నోటీసు అందజేత

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6నుంచి చేపట్టనున్న సమ్మె నోటీసులను పలువురు పంచాయతీ కార్మికులు బుధవారం మండల గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం ఎంపిడీఓ జ్ఞానప్రకాష్ రావుకు అందజేశారు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెద్దోళ్ల వరలక్ష్మి, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: పంచాయతీ కార్మికులు గురువారం నుంచి చేపట్టనున్న సమ్మె పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో పలువురు పంచాయతీ కార్మికులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోనూరి నర్సిరెడ్డి, కొంగరి మారయ్య, సైదులు, వీరయ్య, రవి, మహేష్, బద్దు, సుశీల, లక్ష్మమ్మ, మల్లమ్మ, పద్మ, మాదవి తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లికి రూ. 13.57 కోట్లు మంజూరు

భూదాన్‌పోచంపల్లి : మండలానికి రోడ్లు, బ్రిడ్జి నిర్మాణాలకు గాను ప్రభుత్వం సీఆర్ఆర్ నిధులు రూ.13.57 కోట్లు విడుదల చేసింది. శివారెడ్డిగూడెం -నూరెపల్లి మధ్య మూసీపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.25 కోట్లు, అబ్దుల్లానగర్ నుంచి కప్రాయిపల్లి మీదుగా రుద్రవెల్లి బ్రిడ్జి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3.35 కోట్లు, నారాయణగిరి నుంచి వయా కోసగుండు మీదుగా దేశ్‌ముఖి వరకు రూ.3.67 కోట్లు, వంకమామిడి నుంచి శేరిల్లాకు బీటీ రోడ్డుకు రూ.2.11 కోట్లు కేటాయించనున్నారు. నిధులు మంజూరు చేసినందుకు గురువారం సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు


తండ్రికి తలకొరివి పెడుతున్న కూతురు నందిని

రామన్నపేట : అనారోగ్యంతో మృతి చెందిన తండ్రికి కూతురు తలకొరివి పెట్టి కన్న రుణాన్ని తీర్చుకుంది. మండలంలోని కక్కిరేణి గ్రామపంచాయతీ కార్మికుడు చెన్నని రవి(35)బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. అతనికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారులు లేక పోవడంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న పెద్దకూతురు నందిని తండ్రికి తండ్రికి అంతిమ యాత్ర నిర్వహించి, దహన సంస్కారాలను పూర్తి చేసింది. తండ్రిని కోల్పోయి రోధిస్తున్న ఆడపిల్లలను చూసి పలువురు కంటతడి పెట్టారు. దహన సంస్కారాలకు పలువురు గ్రామస్తులు ఆర్థిక సాయం అందజేశారు.

ముగిసిన ఎంపిక పోటీలు

భువనగిరి : క్రీడా పాఠశాలలో 4,5వ తరగతిలో ప్రవేశాల కోసం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న మండలస్థాయి ఎంపిక పోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ్య , ఎంపీఓ నాగవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయి పోటీల్లో ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బెజ్జం బాలకృష్ణ, పీఈటీలు రమణ, రఘువీర్‌సింగ్, గోపాల్, వెంకట్ రెడ్డి. బాలాజీ, జ్ఞానేశ్వరీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు డేగల పాండు తల్లి లక్ష్మమ్మ బుధవారం మృతి చెందింది. లక్ష్మమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట లింగస్వామి పాల్గొన్నారు. అదేవిధంగా లక్ష్మమ్మ మృతదేహాన్ని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన యాకరి రాము ఇటీవల మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోటకొండూర్: మండలంలోని చాడ మదిరగ్రామమైన పిట్టలగూడెం గ్రామానికి చెందిన కాళియ చంద్రయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 25వేల చెక్కును బుధవారం సర్పంచ్ ఆడెపు విజయ అందజేశారు. కార్యక్రమంలో శశిధర్‌రెడ్డి, రమేష్, భరత్, పాండు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కందుకూరి యాకయ్యకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీని బుధవారం ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ జిల్లా మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, వార్డు కౌన్సిలర్ వనం స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో పందుల సురేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రైల్వే అండర్‌పాస్‌ను వినియోగంలోకి తెస్తాం

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలో ఉన్న రైల్వే అండర్‌పాస్‌ను వినియోగంలోకి తెస్తామని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. కాలనీలో నిరుపయోగంగా ఉన్న రైల్వే అండర్‌పాస్‌ను బుధవారం ఆయన పరిశీలించారు.

బీఆర్ఎస్ నాయకులపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : మండలంలోని అనంతారం గ్రామంలో దళిత మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన బీఆర్ఎస్ నాయకులపై వెంటనే చర్య తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్యటన నేపథ్యంలో దళిత బంధు, ఇతర అభివృద్ధి పనులపై ప్రశ్నిస్తున్న దళిత మహిళలపై దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో హరిప్రసాద్, నర్సింహ, మహేందర్, కృష్ణారెడ్డి, ప్రదీప్ ఉన్నారు.

తపాలా కేంద్రంలో ఆధార్ సేవలు ప్రారంభం

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆదార్ సేవలను బుధవారం జిల్లా పోస్టల్ అదనపు అధికారి కె.భూమయ్య ప్రారంభించారు. సేవలు, కొత్త ఆదార్ కార్డ్, చిరునామా పుట్టిన తేదీ మార్పులు, ఫోన్ నెంబర్ లింక్ బయోమెట్రిక్ మార్పుల సంబంధించిన సమాచారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రవీణ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ

రామన్నపేట : మండలంలోని ఎన్నారం ప్రాథమిక పాఠశాలకు అదే పాఠశాల ఉపాధ్యాయుడు వి.రమేష్ బుధవారం రెండు ఫ్యాన్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థికి సీటు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి లక్కారం గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థి కాసోజు నిఖిల్‌చారికి బాసరలోని ట్రిపుల్‌లో సీటు లభించింది. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపల్ దీప, ఉపాధ్యాయులు పల్లె కృష్ణయ్య, అనిత, ప్రసన్న, సంగీత, శ్రీలత అభినందించారు.

స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

చౌటుప్పల్ : మేధా చారిట్రబుల్ ట్రస్టు స్కాలర్‌షిప్ ఎంపిక టెస్టులో తమ పాఠశాలకు చెందిన ఉష్కాగుల తేజశ్రీ, కాసోజు నిఖిల్‌చారి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

మోత్కూరు : మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు జీఓ 60 ప్రకారం నిర్ణయించిన వేతనాలు అమలు చేయాలన్నారు. సమావేశంలో యాదగిరి, పిట్టల చంద్రయ్య, సోమరాజు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

భువనగిరి : అనంతారం గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో అనంతారం గ్రామంలో 100 శాతం సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలను నిర్మించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్‌తో పాటు బీసీ కురుమ సంఘం భవన నిర్మించారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి గెలవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అవాస్తమన్నారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, మహేష్, హరిబాబ్, రవికుమార్, అరవింద్, శ్రీను, మల్లేష్, మహేష్, రంగయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి : పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ (బాలుర) జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ఈ నెల 7వ తేది వరకు దరఖాస్తు చేసుకొవచ్చని కళాశాల ప్రిన్సిపల్ శ్రీరాం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023లో పదో తరగతి పరీక్షల్లో 9.0 ఆ పైన జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

యూసీసీని ఉపసంహరించుకోవాలి

సంస్థాన్ నారాయణపురం : యూసీసీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఐఎస్‌టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ పల్లవిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు బైకని నరేందర్, అంజనేయులు, రఫీ. సైదాచారి, యాదయ్య, నరేష్, మైలారం రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా వనిత

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా దొనకొండ వనిత ను నియమిస్తూ బుధవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.